ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఉదయం * *

పంపుటి: 16 సంచిక 42 * సికింద్రాబాద్ 13-11-1975 గురువారం * 6 పేజీలు 25 పైసలు

Grams "BHOOMI"
Office: Three Lines—72126
Phone: Editorial—72127

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH

113555

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" 36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3, ఆం.ప్ర.

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్ 240 చెం.మీ. వరకు చెం.మీ. 18	4-40
కంట్రాక్టు 250 చెం.మీ. 12 నెలలకు	3-30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు	5-50
కంపెనీ అర్థవార్షిక నివేదికలు చెం.మీ.	4-40
ప్యానల్స్ క్యాబినెట్	33-00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు	27-50

(సర్చార్జి 20% అదనం)

వివరాలకు — అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఐదేళ్ళలో నాగార్జునసాగర్ అభివృద్ధికి 150 కోట్ల ప్రపంచ బ్యాంకు సహాయం

ఫిబ్రవరిలో ఒప్పందంపై సంతకాలు జరగగలవని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 12

నాగార్జున సాగర్ ఎడమ కుడి కాల్వలను ఆయకట్టు ప్రాంతాన్ని అభివృద్ధి పరచడానికి వచ్చే ఐదేళ్ళలో ప్రపంచ బ్యాంకు 150 కోట్ల రూపాయల సహాయాన్ని ఇవ్వడానికి అంగీకరించినది

ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ముగ్గురు నేడు ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో చర్చలు జరిపినప్పుడు ఈ అంగీకారం కుదిరినది.

చర్చల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇందుకు సంబంధించిన తుది ఒప్పందంపై వచ్చే ఫిబ్రవరి నెలలో సంతకాలు జరుగుతాయని చెప్పారు.

రాష్ట్రప్రభుత్వం ప్రతిపేటా కేటాయిస్తున్న నదికోట్ల రూపాయలమొత్తంకాక కుడి, ఎడమ కాల్వల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి, ఆయకట్టు ప్రాంతాన్ని అభివృద్ధివరచడానికి మరో150కోట్లు అవసరం కాగలవని ముఖ్య మంత్రి అన్నారు.

ఈ రెండు కాల్వల నిర్మాణం పూర్తి అయినప్పుడు మరో 13నుండి 17 లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యం ఏర్పడుతుంది. నాగార్జునసాగర్ క్రింద ఇదివరకే నది లక్షల ఎకరాల భూమిని సాగులోకి రేవడం జరిగింది.

ఈయేటినుండి లభ్యం

ప్రపంచబ్యాంకు సహాయం ఈయేడాది నుండే లభ్యం కాగలదని ముఖ్యమంత్రి చెప్పారు. నీళ్ళవాడకం, ఆయకట్టు రోడ్ల అభివృద్ధి వంటివి చేపే పద్ధతులు ఇత్యాది విషయాలపై ప్రపంచ బ్యాంకు సాంకేతిక పరిజ్ఞానాన్నికూడా అందజేస్తుందని ఆయన తెలిపారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం 13 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించినది. కేంద్రం మరోమూడున్నరకోట్లు గ్రాంటుగా ఇచ్చింది.

విద్యుచ్ఛక్తి పథకాలు

శ్రీశైలం, నాగార్జున సాగర్ విద్యుచ్ఛక్తి ఎడమకాల అవసరాలను అంతవాటేయడానికి పొదిఅరేబియా, ఎత్తిపోతల పథకాలను ఎంచుతున్నదని, ఆ బృందం ఈనెల 20వ తేదీనాడు ఇక్కడికి వస్తుందనికూడా ముఖ్యమంత్రి చెప్పారు.

ఉభయ వియత్నామ్ అధికారుల చర్చలు

బాంకాక్, నవంబర్ 12 (ఎ.పి.)

ఉభయ వియత్నాంల విలీనీకరణకు సంబంధించిన అంశంపై చర్చలు కొనసాగించడానికి ఉత్తరవియత్నాంకు చెందిన అన్నత్రాధికారుల బృందం ఒకటి నేడు సైగాన్‌వెళ్ళినట్టు హనోయ్ రేడియో వెల్లడించింది.

ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు ట్రువాంగ్‌చిన్ నాయకత్వంలో ఈబృందం సైగాన్ వెళ్ళినట్టు ఆరేడియో పేర్కొన్నది. హనోయ్ విమానాశ్రయం పొడవునా ఉభయ దేశాల జాతకాలతోను, బ్యానర్లతోను అలంకరించినట్టు హనోయ్ రేడియో ప్రకటించింది. "వియత్నాం అంతా ఒకటే - వియత్నాం ప్రజలంతా ఒకటే" అని "ఉభయ వియత్నాంల విలీనం సామ్యవాద ప్రగతికి వంతేరం" అని బ్యానర్లపై వ్రాసి ఉన్నట్టు ఆరేడియో వివరించింది.

దాదాపు రెండుదశాబ్దాల వేర్పాటుఅనంతరం రెండు వియత్నాంల నడుమ తంతి, తపాలా సంబంధాలుకూడా మెరుగుపరిచినట్టు, రోజూ హనోయ్, సైగాన్‌ల మధ్య రెండు లక్షలకుపైగా ఉత్తరాలు నడుస్తున్నట్టు హనోయ్‌రేడియో పేర్కొన్నది.

కేశవానందభారతి కేసుపై సుప్రీంకోర్టు పునః పరిశీలన హఠాత్తుగా విరమణ

పూర్తి బెంచిని రద్దు చేసినట్టు ప్రధాన న్యాయమూర్తి ఎ. ఎన్. రే ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 12 (పి.టి.ఐ)

కేశవానందభారతి కేసులో ఇచ్చిన తీర్పును పునః పరిశీలించడానికి ఏర్పాటైన పద ముగ్గురు జడ్జీల బెంచిని రద్దు చేస్తున్నట్టు సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎ ఎన్. రే నేటి ఉదయం ప్రకటించి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు.

1973లో కేశవానందభారతి కేసులో కోర్టు మెజారిటి తీర్పుద్వారా నిర్ణయించినట్టు రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంటుకుగల అధికారం "మౌలిక వ్యవస్థను" మార్చగూడదన్న పరిమితికి లోబడి నదా అనే విషయం నిర్ణయించడానికి రెండురోజులక్రితం పూర్తి కోర్టు సమావేశం ఏర్పాటైనది.

నేడు మూడవరోజున కోర్టు సమయానికి మామూలుగా న్యాయవాదులంతా హాజరైనారు. 13మంది జడ్జీలు కూడా వచ్చి కూర్చున్నారు. శ్రీ ఎన్.ఎ. పాల్కీవాలా ప్రాథమిక అభ్యంతరానికి నిన్న సమాధానమివ్వడం ప్రారంభించిన అటార్నీ జనరల్ శ్రీ నిరేన్‌డే తమ వాదాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నారు.

అప్పుడు "ఈబెంచి రద్దుచేయబడింది" అని ప్రధానన్యాయమూర్తిప్రకటనచేశారు.

అలా ప్రకటిస్తూ శ్రీ రే ఈ రెండు రోజులలో జరిగిన వాదోపవాదాలు "గాలిలో" జరిగాయని అన్నారు.

"మౌలికవ్యవస్థ" ప్రసక్తితెచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు రాజ్యాంగ సంబంధమైన బెంచి ముందట వింటుందని తత్పూర్వ తాన్ని పూర్తి కోర్టు విచారణ జరపవలసి ఉంటుందనే ఉద్దేశంతో ఏకీభవించి ఆ బెంచీ తీర్పులో విస్తృత బెంచి పరిశీలన జరపవలసినదని కూడా తీర్పునిచ్చారు న్యాయమూర్తి అన్నారు.

తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ యస్. రామచంద్రరావు అనే న్యాయవాది తక్కిన జడ్జీలతో కూడిన బెంచి ముందు ఆంధ్ర ఉద్యోగుల పిటిషన్‌కు ప్రస్తావనకు తెచ్చారు.

"ఆ విషయాన్ని రాజ్యాంగ సంబంధమైన బెంచి పరిశీలిస్తుంది" అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. "ఎప్పుడు అనేది తెలియదు" అని కూడా అన్నారు.

ఈ కేసును శ్రీ బి. జగదీశ్వరరావు తదితరులు లేవదీశారు. ఉద్యోగుల వ్యవహారాలను హైకోర్టు పరిశీలనావరిధి నుండి తొలగించి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు అప్పగించడంపట్ల అత్యంతరం తెలుపుతూ వారు దరఖాస్తుదారులు చేశారు. హైకోర్టు పరిశీలనా పరిధి నుండి ఈ అంశాన్ని తప్పించడం రాజ్యాంగంమౌలిక వ్యవస్థకు భంగకరమని వారి వాదం.

వెంకటనారాయణకు ప్రజాబంధు బిరుద ప్రదానం

ఏలూరు, నవంబర్ 12 (హి.స)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాదనేని వెంకటనారాయణ వట్టిపూరి సన్మాన సభలో "ప్రజాబంధు" అనే బిరుదాన్ని బహూకరించారు.

ఈ సభలో శ్రీ పామర్తి వేదం జానకి రామశర్మ వ్రాసిన "ఉత్తర రామచరితం" అనే గ్రంథాన్ని శ్రీ వెంకట నారాయణకు అంకితం ఇచ్చారు.

శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, కల్లూరు చంద్రమౌళి, టి. హయగ్రీవాచారి, టి వెంకట్రామయ్య, తదితరులు శ్రీ వీరమాదనేని సేవలను ప్రశంసించారు.

నాన్ జర్నలిస్టుల తాత్కాలిక సహాయం సమస్యపై ప్రశ్నావళి

బొంబాయి నవంబర్ 12 (యు.ఎన్.ఐ)

నాన్ జర్నలిస్టులకు తాత్కాలిక సహాయం చెల్లింపు సమస్యను చర్చించడానికి సెప్టెంబర్ రెండవ సమావేశం జరిపిన పేజీ బోర్డు యజమానులు సిబ్బంది సంఘాలు పూరించేని ఎంపిడానికై ఒక ప్రశ్నావళిని నిర్మించేని నేడు దానిని ఆమోదించింది.

ఈ ప్రశ్నావళిని ఈ నెల మూడవ వారంలో యజమానులకూ, సిబ్బంది సంఘాలకూ పంపుతారు. వారి మంచి సమాధానాలు తర్వాత వారాగు వారాల లోగా బోర్డుకు అందవలసియున్నది.

అఖిలభారత పత్రికా సంస్థల సిబ్బంది సంఘం మాత్రం పత్రికలలోని అన్ని తరహాల కార్మికులకు 125 రూపాయల తాత్కాలిక సహాయాన్ని ఇవ్వాలని ఇదివరలోనే కోరింది

జె. పి. విడుదల

న్యూఢిల్లీ, నవంబరు 12 (యు. ఎన్. ఐ)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను నేడు పెరోల్‌పై విడుదల చేసినట్లు తెలియవచ్చింది.

జంట నగరాల ప్రజలకు ఇతోధికంగా మార్కెటింగ్ తదితర సౌకర్యాల కల్పన

చిలుకలగూడా మునిసిపల్ మార్కెట్ ప్రారంభోత్సవసభలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 12

వచ్చే రెండేళ్ళలో జంటనగరాల పౌరులకు ఇతోధికంగా మార్కెట్ తదితర సౌకర్యాలు లభింపగలవని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ చిలుకలగూడా మార్కెట్ సముదాయానికి ప్రారంభోత్సవం గావిస్తూ ప్రకటించారు.

ముఖ్యమంత్రి నేడిక్కడ రెండు లక్షలతో నిర్మించిన కాళ్ళకిరి మునిసిపల్ మార్కెట్‌కు ప్రారంభోత్సవం చేస్తూ 81 లక్షలతో నిర్మింతమవుతున్న మునిసిపల్ మార్కెట్ సముదాయానికి శంకుస్థాపన చేశారు.

ఆరు సూత్రాల పథకంకింద నగరాన్ని అభివృద్ధివరచడానికి కేంద్రం 10 కోట్లు కేటాయించినదని ముఖ్యమంత్రి చెప్పారు. ఇది ఈ పథకం కింద చేపట్టిన రెండవ కార్యక్రమమని ఆయన చెప్పారు. ఈ మొత్తంలో కొంత నగరాభివృద్ధి సంస్థ అప్పు పెడుతుందని తక్కినదంతా మునిసిపల్ కార్పొరేషన్ అప్పు పెట్టగలదని ముఖ్యమంత్రి అన్నారు.

ఇదిగాక రాజధాని నగరాల సహాయ కార్యక్రమంకింద మరికొంత మొత్తం లభింపవచ్చుననికూడా ఆయన అన్నారు.

నగరానికి మంచినీటి సరఫరా, డ్రైనేజీ ఏర్పాట్లు ఎప్పుడో జరగాలి కాలాతీతంగా జరుగుతున్నప్పుడు, చేసినదని ఇప్పుడుకూడా పని 30 సంవత్సరాలదాకా జనాభా పరిణామల అభివృద్ధిఅవకాశాలను దృష్టిలోపెట్టుకొని కొత్త పథకాలను రూపొందించవలసి ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

సంగారెడ్డి సమీపంలో నందీరానదినుండి నగరానికి సరఫరా చేస్తున్న నీరు సరిపోవడంలేదు కాబట్టి సింగూరు ప్రాజెక్టును నిర్మించి అక్కడినుండి మంజీరా నీరు నగరానికి తీసుకురావాలని సంకల్పించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

వచ్చే రెండేళ్ళలో అనేక కొత్త మార్కెట్లు నిర్మాణం కాగలవని హోల్‌సేల్ మార్కెట్లు మలక్‌పేటవద్ద మహబూబ్‌మంజిల్‌లో ఒకటి మహబూబ్‌నగర్ రోడ్డుపైన బహదూర్‌పురావద్ద ఒకటి ఏర్పాట్లు కాగలవని ఆయన తెలిపారు.

బ్రహ్మానంద చిత్రపురివద్ద ఆలోనగర నిర్మించాలని నగరంనుండివచ్చే వాహనాలు తల్లా మల్లారాయుడు అధ్యక్షోపన్యాసం చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మార్కెట్లు నిర్మింప తలపెట్టిందన్నారు.

దీనితర్వాత మారేడుపల్లిలో మార్కెటు నిర్మాణాన్ని చేపట్టనున్నట్టు ప్రకటించారు. పుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి రోడ్లను విశాలంచేసి పౌరులకు సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. నగరంలో రద్దీని తీసివేయడానికి తొలగించే దుకాణాలవాళ్ళకు కొత్త మార్కెట్లలో స్థలం చూపించగలమని ఆయన హామీ ఇచ్చారు.

ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ టి. అంజయ్య మాట్లాడుతూ ఈకార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ నిర్మాణ దినోత్సవ కార్య

(మిగిలిన 4వ పేజీలో)

రాజకీయాలతో సంబంధం లేదని బంగ్లాదేశ్ సేనాని

జియావుర్ రహమాన్ ప్రకటన

ఢాకా, నవంబర్ 12 (పి.టి.ఐ)

దేశంలోని రాజకీయాలతో తనకెలాంటి సంబంధం లేదని బంగ్లాదేశ్ సైనికదళాల ప్రధానాధికారి, మార్షల్‌లా ఉప ప్రధాన పాలనాధికారి మేజర్ జనరల్ జియావుర్ రహమాన్ ప్రకటించారు.

బంగ్లాదేశ్ రేడియోలో విన్న మాట్లాడుతూ, సమీక్యతను కాపాడవలసిందిగా ఆయన అన్ని వర్గాల ప్రజలకు, సాయుధ దళాలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ఉండాలని ఆయన సైనిక దళాలను హెచ్చరించారు.

రాజకీయాలతోతనకుసంబంధమున్నట్టు కొన్నిచోట్ల ప్రచారం సాగుతున్నది. కాని రాజకీయాలతో తనకేమాత్రం సంబంధం లేదు. విధానికి వ్రస్తుత ప్రభుత్వం పార్టీ రహిత, రాజకీయేతర ప్రభుత్వమనిమేజర్ జనరల్ రహమాన్ వివరించారు.

సాయుధ దళాలకు చెందిన అందరూ కూడా రాజకీయాలకు అతీతంగా ఉండగలరని తాము భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

దేశంలో రాజకీయ కార్యక్రమాల పునరుద్ధరణకై తన ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

పత్రికలు, కమ్యూనిస్టులతో వ్రజలలోఅశాంతిని రెచ్చగొట్టడానికి కొందరుస్వార్థ పరులు సైనికదళాల పేరుతో ప్రజలను హింసిస్తున్నారని ఆయనఅన్నారు. ఇలాంటి దుర్వర్తనను అంతమొందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

దేశంలో సైనికపాలనం అమలులో ఉన్నప్పటికీ, ప్రభుత్వంపెత్తిరుగుబాటుకై ప్రజలను ఈ స్వార్థపరశక్తులురెచ్చగొడుతున్నట్టు ఆయన ఆరోపించారు.

బంగ్లాదేశ్ విముక్తి తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గత ఆగస్టు 14 వ తేదీ వరకు సాయుధదళాలను నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నది. ఈ అలక్ష్యంవల్ల ఏర్పడిన పరిణామాలను తృటిలో తొలగించడం సాధ్యం కాదు. సాయుధ దళాలకు అత్యాధునిక పద్ధతులలో సైనిక శిక్షణ ఇవ్వవలసి ఉన్నదని మేజర్ జనరల్ రహమాన్ అన్నారు.

రహమాన్ ఉపన్యాసాన్ని బంగ్లాదేశ్ రేడియో నేడు రెండవసారికూడా ప్రసారం చేసినది.

చమురు ధరలు ఇప్పట్లో పెరిగే అవకాశం లేదు

సౌదీ అరేబియా మంత్రి ప్రకటన

లండన్, నవంబర్ 12 (ఎ.పి)

వచ్చే సంవత్సరాంతంలోగా చమురు ధరలు పెరుగబోవని కొన్నిరకాలచమురు ధరలు ఇటీవలనే తగ్గాయనిసౌదీ అరేబియా చమురు వ్యవహారాలమంత్రి అహ్మద్ జకియమాని తెలిపారు.

డెలీ టెలిగ్రాఫ్ ఎడిటర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పశ్చిమదేశాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడితేచమురుకొనుగోలు తీవ్రంగా పెరిగేవరకూ పల్చ మాత్రంగా నైనా ధరలు పెంచడంన్యాయంకాగలదని. పెట్రోలియం ఎగుమతిచేసే దేశాల సంస్థ సమావేశం చమురుధరలపరిస్థితినిసమీక్షించడానికి వచ్చే జూన్‌లో సమావేశమవుతుందని తెలిపారు.

ఆశించినదానికన్నా చమురువినియోగం అవసరాలు పెరుగలేదని తక్కువగాఉన్నాయని అందువల్ల చమురుధరలు తగ్గించవలసిన ఎరిస్థితి రాగలదని అహ్మద్‌జకియమాని అన్నారు

ఇప్పుడు చమురుధరలను ఏ మాత్రం పెంచినాసరే అంతర్జాతీయ వ్యవస్థవానివల్ల దెబ్బతినకపోయినా ఆయాదేశాలఆర్థికపరిస్థితి మెరుగవడం ఇంకా ఆలస్యం కాగలదని, పశ్చిమ దేశాల ఆర్థిక ఎరిస్థితి త్వరితగతిన మెరుగుపడాలని మేము కోరుతున్నామని ఆయన వివరించారు.

చమురు ధరలను స్థిరీకరించే విషయమై చమురుఉత్పత్తిచేసే దేశాలు, పారిశ్రామిక దేశాలు, వర్తమానదేశాలు అంతర్జాతీయ ఒప్పందాన్ని కుదుర్చుకొనే విషయమై చమురు ఉత్పత్తిచేసే దేశాల సంస్థ కొన్ని ప్రతిపాదనలను త్వరలో చర్చించనున్నట్టు కూడా ఈ ఇంటర్వ్యూలో ఆయనతెలిపారు.

మొరాకోప్రతినిధులు మాడ్రిడ్ రాక

మాడ్రిడ్, నవంబర్ 12 (రాయిటర్)

వివాదాస్పదమైన పశ్చిమసహారా భూభాగం గురించి స్పెయిన్ ప్రభుత్వంతో జరగాగా సంప్రతింపులు జరిపేందుకై, మొరాకో ప్రభుత్వ ప్రతినిధివర్గం ప్రధాని అహమ్మద్ ఉస్మాన్ నాయకత్వాన నిన్న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ చేరుకుంది.

మొరాకో శాంతి యాత్రికులను సహారా భూభాగంనుండి తిరిగి వెనుకకు రప్పించివేయాలని మొరాకో రాజు హసన్ నిర్ణయించినందువల్ల చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి మొరాకో ప్రతినిధివర్గం మాడ్రిడ్ వెళ్ళినది.

సంప్రతింపులు ముగిసే వరకూ ఎట్టి ప్రకటనచేయబోమని మొరాకో ప్రధాని ఉస్మాన్ కిలేకరులకు చెప్పారు.

వెయ్యి రూపాయలలోపు జీతం కలవారికి వేతనాల చట్టం వర్తింపునకు ఆర్డినెన్స్

న్యూఢిల్లీ నవంబర్ 12 (యు. ఎన్. ఐ. పి. టి. ఐ.)

నెలకు వెయ్యిరూపాయలలోపు వేతనం లభించే ఉద్యోగులందరికీ 1936 సంవత్సరపు వేతనాల చెల్లింపు చట్టంలో పేర్కొన్న సౌకర్యాలను లభింపజేయడానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహమ్మద్ నేడొక ఆర్డినెన్స్‌జారీచేశారు.

ఈ ఆర్డినెన్స్ వెంటనే అమలులోనికి వస్తుంది.

ఇదివరలో నాలుగువందలలోపు వేతనంగల ఉద్యోగులకే ఈ సౌకర్యం లభించేది.

వేతనాలను ఉద్యోగికి చెక్కుద్వారా ఇవ్వడానికి లేక అతని బ్యాంక్ అకౌంటులో జమకట్టడానికి ఈ ఆర్డినెన్స్ అవకాశం కల్పిస్తున్నది.

ప్రధాని సహాయనిధికిగానీ కేంద్ర ప్రభుత్వ గెజెట్‌లో ప్రకటించే తదితర నిధులకుగాని ఉద్యోగి ఇచ్చే విరాళాలను వేతనం నుండి మినహాయించి వాటిని యాజమాన్యం అయా నిధులకు జమకట్టే సౌకర్యం కూడా ఈ ఆర్డినెన్స్‌ద్వారా లభిస్తున్నది.

1936 వేతనాల చెల్లింపు చట్టం నిబంధనకు నిర్దిష్ట కాలంలో వేతనాల చెల్లింపు జరిగేట్టు యాజమాన్యాలపై నిర్బంధాన్ని విధింపడమే కాక యాజమాన్య వర్గంవారు నిబంధనపై యదేచ్ఛగా జరిమానాలు విధింపడం, వాటిని వేతనం నుండి మినహాయించడం ఇత్యాది దుర్వర్తనల ద్వారా ఉద్యోగులను దోపిడీ చేయడానికి అవకాశం లేకుండా చేస్తుంది.

ఈ ఆర్డినెన్స్‌వల్ల వేతనాల చెల్లింపు చట్టంలోని సౌకర్యాలు వెయ్యిరూపాయలలోపు వేతనం కలవారందరికీ లభిస్తాయి.

ఇదివరలో ఈసౌకర్యం లభించి తదనంతరం వేతనాలు, కరువుభత్యం ఇత్యాదులు పెరుగడం కారణంగా ఈ సౌకర్యం లభించే వీలులేకుండా ఉన్న వారికందరికీ తిరిగి ఈసౌకర్యం లభింపజేయడం కోసమే ఈ ఆర్డినెన్స్‌ను రాష్ట్రపతి నేడు జారీచేశారు.

వేతనాలను నగదురూపంలోకాక చెక్కుల రూపంలో చెల్లించే ఏర్పాటు చేయడంవల్ల ఉద్యోగులలో పొదుపు అలవడడమేకాక యజమానులకుకూడా వేతనాల చెల్లింపు పని సులభతరమౌతుంది.

1936 చట్టం ప్రకారం 2 వందలలోపు వేతనం కలవారికి మాత్రం లభించేది. 1957లో ఈచట్టంలో సవరణచేస్తూ ఆ పరిమితిని 4 వందలకు పెంచారు. ఇప్పుడు దానిని ఈ ఆర్డినెన్స్‌ద్వారా వెయ్యి రూపాయలకు పెంచడం జరిగింది.

గతవారం ఢాకాలో 30 మంది సైనిక అధికారుల వధ

న్యూఢిల్లీ, నవంబర్ 12 (ఎ.టి ఐ)

గత వారం రోజులలో ఢాకా కంటోన్మెంట్‌లో 30 మంది 40 మంది వరకు సైనిక అధికారులు హత్యగావింపబడినట్లు బంగ్లాదేశ్‌లోని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చినట్లు పశ్చిమదేశాల దౌత్యాధికారులు తెలియజేశారని రాయబార వార్తా సంస్థ ప్రకటించినది.

ఎడబండిని లారీ ఢీకొనగా ముగ్గురి మృతి

హైదరాబాద్, నవంబర్ 12

మెదక్‌జిల్లాలోని ఒంగోలుగ్రామం వద్ద నేటి ఉదయం ఎడ్లబండిని లారీకొనగా ఒక స్త్రీతోసహా ముగ్గురు మరణించారు. మరిద్దరికి తీవ్రంగా గాయాలైనాయి.

నాలుగు మాసాలలో క్షయవ్యాధికి చికిత్స

హైదరాబాద్ నవంబర్ 12(యు.ఎన్.ఐ)

క్షయవ్యాధి చికిత్సలో జాతీయ క్షయవ్యాధి చికిత్సా పరిశోధన కేంద్రం మంచి అభివృద్ధిని సాధించిందనీ క్షయవ్యాధి నిర్మూలనకై ఉత్పత్తి చేసిన కొన్ని ఉత్తమ ఔషధాలను కోరించి చికిత్సకై వాడడంవల్ల మామూలుగా 18 నుండి 24 నెలల వరకూ తగ్గని క్షయవ్యాధి కూడా నాలుగు నెలల కాలంలో తగ్గిపోగల్గుతుందనీ ఢిల్లీలోని చెస్ట్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ప్రొఫెసర్ ఆర్. విశ్వనాథన్ నేడిక్కడ తెలియజేశారు.

ఎన్నతం క్షయవ్యాధి చికిత్స ఖరీదు అర్థంతో కూడుకొన్నదే అయినా, పెన్సిలిన్ వలెనే విస్తారంగా ఆ ఔషధాల వాడకంవల్ల వాటి ధరకూడా చాలా తగ్గే అవకాశాలున్నాయని ఆయన అన్నారు.

క్షయవారి చికిత్సపై ఇక్కడ జరుగుతున్న వార్షిక సమావేశంలో ఆయన పైవివరాలు చెప్పారు.

మా పాఠకులకు మనవి

శ్రీ గద్దె రామబ్రహ్మయ్య, న్యూస్ ఏజెంట్, తంగెళ్ళమూడి, పశ్చిమ గోదావరి జిల్లా, గారిని మా దినపత్రికలు దక్కన్ క్రానికల్ (ఇంగ్లీషు), ఆంధ్రభూమి (తెలుగు)కు మా ఏజంటుగా నియమించాము. పాఠకులు తమకు కావలసిన పత్రికలకు మా ఏజంటును సంప్రదించగోరుతున్నాము.

సర్క్యులేషన్ మేనేజర్

THE ANDHRA BANK LTD

అత్యధిక సేవ చేయుటకై
ఆంధ్రాబ్యాంక్ వారు
తమ 399వ బ్రాంచిని
పిట్లం (నిజామాబాదుజిల్లా, ఆం. ప్ర.)లో
13-11-1975వ తేదీన ప్రారంభిస్తున్నారని
తెల్పుటకు సంతోషిస్తున్నాము.

మా 'కల్పతరువు డిపాజిట్ పథకం'లో చేరండి మరియు మీ డబ్బు ఎంత త్వరితంగా వృద్ధి చెందుతుందో చూడండి.

మండి	వరకు
రు	రు
50	1 000
5,000	1,00,000

త్వరలో క్రింది బ్రాంచీలు ప్రారంభం:
ఆర్మూరు (వరంగల్ జిల్లా) * తాండూరు (హైదరాబాదుజిల్లా)

ది ఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: సెంట్రల్ ఆఫీస్, హైదరాబాదు-500001
చైర్మన్:—కె. కె. నారాయణ్

పంచాంగం

గురువారం-నవంబరు 13

స్వస్తిశ్రీ చాంద్రమాన రాక్షసనామసంవత్సర కార్తీక శుక్ల దశమి సాయంత్రం గం॥ 5-30 నిం॥ల వరకు తదుపరి ఏకాదశి పూర్వాభాద్ర దివారాత్రములు పూర్తి వర్జ్యం ఉదయం గం. 10-37 నిం॥ల నుండి గం. 12-25 నిం॥ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, శుభము.

మధ్యాహ్న సమయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండిబంగారములు, స్టాకులు, షేర్లు ధర హెచ్చును. నూనెలూ, నూనెగింజలు, వత్తి, జనపనార యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గ్యువాంగ్, నవంబర్ 13

స్వతంత్ర అంగోలా అగచాట్లు

అంగోలా దేశానికి స్వాతంత్ర్యం లభించింది:- కాని కొత్తగా వచ్చిన స్వతంత్రం అంగోలాకు ఇంచుమించు అంతర్యుద్ధం తెచ్చిపెట్టింది:- పోర్చుగీస్ ప్రభుత్వం అంగోలాకు స్వాతంత్ర్య ప్రదానం చేసిన తీరుకూడా విస్తారంగా ఉంది:- ఆ పద్ధతిలో స్వాతంత్ర్యం ఏ దేశానికి లభించలేదు:- అంగోలా రాజధాని లువాండాలో పోర్చుగీస్ హైకమిషనర్ సోమవారంనాడు పత్రికా విలేకరులను సమావేశపరచి అంగోలాకు స్వాతంత్ర్యం ఇచ్చివేస్తున్నట్లు ప్రకటించారు:- "అంగోలాను తిరిగి అంగోలా ప్రజలకు అప్పగించి వేస్తున్నాము". అన్నారు:— అదీ సంగతి:- స్వాతంత్ర్య ప్రదానం విలేకరుల గోష్ఠిలో ప్రకటన ద్వారా జరిగింది:- ప్రకటన చేసిన వెంటనే హైకమిషనరు తన యావత్తు సిబ్బందిని, సైన్యాలను వెంటతీసుకొని అంగోలా నుండి నిష్క్రమించారు:— ప్రభుత్వాధికారం ఎవరికి దత్తం చేసినట్లు? హైకమిషనర్ అధికార భవనంపైన పోర్చుగీస్ జెండాను దించివేశారు:- "మేము నిష్క్రమిస్తున్నాం, మీ సంగతేదో మీరే తేల్చుకోండి." అనే శాఖ:- ఈవిధంగా స్వాతంత్ర్య ప్రదానం ఎక్కడా జరుగలేదు:- అధికారం చేతులు మారలేదు, పోనీ విప్లవంనుండి ఒక కొత్త ప్రభుత్వం ఆవిర్భవించలేదు:- అంగోలాలో మూడు రాజకీయ పార్టీలు లేదా విమోచన దళాలు ఉన్నాయి - అందులో ఏఒక్కదానికి మరొక దానితో పడదు:- సంవత్సరాల తరబడి అక్కడ అంతర్యుద్ధం సాగుతున్నది:- రక్తపాతం జరుగుతున్నది:-

ఏదో ఒక రాజకీయపార్టీకి అధికారం దత్తం చేయాలని పోర్చుగీస్ సామ్రాజ్యవాదులు కడచిన అక్టోబర్ నుండి ప్రయత్నించారు:- ఎన్నికలు జరుపడానికి కూడా సన్నాహాలు చేశారు:- అన్ని ప్రయత్నాలు విఫలమైనాయి:- విమోచనపోరాటంసాగిస్తున్న మూడు దళాలలో ఒక దాని పేరు అంగోలా ప్రజావిముక్తి ఉద్యమ దళం, మరొకటి సంపూర్ణ స్వాతంత్ర్యసాధన దళం, మూడవది జాతీయ విమోచన దళం, మూడింటి మధ్య కొంత కాలంనుండి భీషణ సంఘర్షణ కొనసాగుతున్నది:— ఆఫ్రికా రాజ్యాల సమాఖ్యవారు ఈమూడింటి మధ్య సంధి కుదర్చడానికి ప్రయత్నించి విఫలమైనారు:- మిశ్రమ ప్రభుత్వానికైనా అంగీకరింపచేయాలని ప్రయత్నించారు:- ఏదీ కుదరలేదు:- అందుకు కారణాలున్నాయి:- మూడిటిలో ఒక దళాన్ని సోవియెట్ రష్యా ప్రోత్సహించి ఆయుధాలూ, సబ్సిడీతో సహా సకల విధాల మద్దతు ఇస్తున్నది:- మరొక దళాన్ని చైనా మరికొన్ని ఆఫ్రికన్ రాజ్యాలు బలపరుస్తున్నాయి:- మూడో దళాన్ని అమెరికా బలపరుస్తున్నది:- అంగోలాలో ప్రాబల్యంకోసం చైనా, రష్యా అమెరికా ప్రభుత్వాలు పెనుగులాడుతున్నాయి:— తత్ఫలితంగా అంగోలాలో అరాజకం తాండవించి అంతర్యుద్ధం చెలరేగుతున్నది:— ఐదు వందల సంవత్సరాల పోర్చుగీస్ బానిసత్వం తర్వాత ఇప్పుడు అంగోలాకు స్వాతంత్ర్యం లభించింది, కాని స్వాతంత్ర్య ఫలం ఎవరికీ దక్కకుండా మూడు వేర్వేరుదళాలు భీషణ పోరాటం సాగిస్తున్నాయి:- రష్యా మద్దతు ఉన్న దళం స్వాతంత్ర్యానంతరం తానే అధికారానికి వచ్చినట్లు ప్రకటించి ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది:- అందుకు ప్రతి చర్యగా మరొక దళం తాను పోటీ ప్రభుత్వాన్ని స్థాపించినట్లు ప్రకటించింది:- ఖాజా వార్తల ప్రకారం రాజధాని సివార్లలో భీషణ సంగ్రామంకొనసాగుతున్నది:- ఒక దళం ప్రభుత్వాన్ని సోవియెట్ రష్యా వెంటనే గుర్తించింది:- వెనువెంటనే అమెరికా ఒక ప్రకటనచేస్తూ అంగోలాలో ఎవరి ప్రభుత్వాన్ని తాను ఇంకా గుర్తించలేదనిస్పష్టంచేసింది:- ఈజిప్టు మరొక ప్రకటన చేస్తూ బాహాటంగా స్వతంత్ర అంగోలాను గుర్తించింది గాని ఎవరి ప్రభుత్వాన్ని సమర్థిస్తుందో చెప్పలేదు:-

ఆఫ్రికా భూఖండం పడమటి తీరానికి దక్షిణాన ఉన్న అంగోలా దేశ జనాభా 58 లక్షలు:- సహజసంపద రీత్యా సుసంపన్నమైన దేశం; అక్కడ చమురు నిక్షేపాలున్నాయి; వజ్రాల గనులున్నాయి; మేలురకం ఇనుప ఖనిజం కూడా లభిస్తుంది:- వ్యవసాయోత్పత్తి పుష్కలంగా ఉంది:- ప్రత్తి, కాఫీ, అరటి పండ్లు మొదలైన వాణిజ్య పంటలు కూడా సమృద్ధిగా పండుతాయి:— భౌగోళికంగా కీలకస్థానంలో ఉన్నందువల్ల అగ్రరాజ్యాల కళ్లు దానిమీద పడ్డాయి:- అందువల్ల స్థానిక దళాలకు మద్దతు ఇచ్చి రష్యా, అమెరికా, చైనా దేశాలు తమ ప్రాబల్యాన్ని అక్కడ నెలకొల్పడానికి గుంజాటన పడుతున్నాయి:- తెరవెనుకనుండి అంతర్యుద్ధాన్ని నడిపిస్తున్నాయి:- ఒక దళానికి సోవియెట్ రష్యా ఇస్తున్న మద్దతును మొన్న అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ గారు తీవ్రంగా విమర్శించారు:- ప్రపంచంలో ఆయా చోట్ల ఉద్రేకాలు సడలించడానికి సుముఖంగా ఉన్నట్లు చెపుతున్న రష్యా వాగ్దాన భంగం చేస్తున్నట్లు ఆరోపించారు:- "తన ప్రాబల్య విస్తరణకోసం రష్యా ఇలాంటి పనులు చేస్తుంటే అమెరికా చేతులు ముడుచుక కూర్చోవడం కుదరదు" అన్నారు:- అంగోలాలో రష్యాకు కావల సింది కేవలం రాజకీయ ప్రాబల్యం:— అమెరికాకు అంగోలాలో ఆర్థిక ప్రయోజనాలు చాలా ఉన్నాయి:- రష్యా ప్రాబల్యాన్ని ఎక్కడికక్కడ ఎదుర్కోవడమే చైనా వ్యూహం; అందువల్ల అంగోలాలో ఒక పక్షాన్ని సమర్థిస్తున్నది:- ఈ విధంగా అగ్రరాజ్యాల జోక్యంవల్ల అంగోలా ప్రజలు సలిగిపోయి అగచాట్ల పాలవుతున్నారు; స్వాతంత్ర్యం వచ్చిందన్న పేరేగాని తీరా అది వచ్చాక అంగోలా మరింత సంక్షోభంలో పడింది.

ఆంధ్రప్రదేశ్ న్యూటర్స్ ఫ్యాక్టరీకి ఈ నెల 11వ తేదీన పటంచెర్వులో ప్రారంభోత్సవం చేసిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగించినప్పటిదృశ్యం. న్యూటర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప్రతాప్‌రెడ్డి, కేంద్ర మంత్రి శ్రీ ఎ. సి. జార్జి, న్యూటర్స్ ఇండియా చైర్మన్ శ్రీ సౌందరరాజన్ కూడా చిత్రంలో ఉన్నారు.

పెట్టిబాకీరీ చేయిస్తున్న నేరానికి నలుగురిఅరెస్టు

బెంగుళూర్, నవంబర్ 12 యు.ఎన్.ఐ

ఇక్కడకు పదహారు కిలోమీటర్ల దూరానగల బసవనపూర్‌లో పెట్టిబాకీ చేయిస్తున్న నేరారోపణపై పోలీసులు ఒక కార్పొరేషన్ మాజీని, తన ముగ్గురు సహచరులను అరెస్టుచేశారు. పిల్లలచేత పనిచేయించుకోవడం, కనీస వేతనాల చట్టం దిక్కారం. కార్మికుల నష్టపరిహార చట్టంక్రింద వీరిపై దర్యాప్తు సాగుతున్నది.

ఇటీవలె పెట్టిబాకీని రద్దుచేస్తూ రాష్ట్రపతి ఒక ఆర్డినెన్సు జారీచేశారు. స్థానిక పత్రికఒకటి ప్రచురించిన ఒకవార్త మేరకు ప్రభుత్వం వీరిని అరెస్టుచేసింది. అతడు వాత సగర మేజిస్ట్రేట్ వారిని జైలుపై విడుదలచేశారు.

పెట్టిబాకీచేస్తున్న ఆ హలేలకు సత్వరము సహాయ సహకార్యాలు కల్పించాలని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. అర్హులైనవర్గాలకు రాష్ట్రకోర్టే ఒక కౌన్సిలు కూడా పోలీసులు సాకిపేసంచేస్తున్నారు. క్రషర్‌పై చిన్నపిల్లలు పనిచేస్తున్న కారణంగా ఈవర్గ గైకొన్నట్లు డిప్యూటీకమిషనర్ శ్రీ బాలసుబ్రహ్మణ్యన్ చెప్పారు. బెంగుళూర్ నగరంచుట్టూగల అన్ని క్వారీలను సందర్శించి, అక్కడి స్థితిగతులపై ఒకనివేదిక పదిహేనురోజులలోగా తనకు సమర్పించాలని ఆయన ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్‌లను ఆదేశించారు.

గద్వాల్‌లో 275 స్థలాల పంపిణీ

మహబూబ్‌నగర్, నవంబర్ 12

గద్వాల్‌లో ఇటీవల జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర హార్టికల్చరింగ్ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ 275 మంది పేదకుటుంబాలకు తరగతులవారికి ఇండ్లస్థలాల పట్టాలను పంచిపెట్టారు. 340 భూమిలేని పేద వారికి రుణాలను తీసికొనే అర్హతాపత్రాలను పంచిపెట్టారు. భూకమతాల చట్టం క్రింద 34 మందికి పట్టాపత్రాలను పంచిపెట్టారు. పార్లమెంటుసభ్యులు శ్రీ భీష్మదేవ్, శాసన సభ్యులు శ్రీ పాగా పుల్లారెడ్డి, విధాన పరిషత్ సభ్యులు శ్రీ రాడుదేవిరెడ్డి ప్రభృతులు ఈ సభకు హాజరయినారు.

కోదాడు సమితిలో పాఠశాలభవనం ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబర్ 12

సాంఘిక సంక్షేమమంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి నల్గొండజిల్లా కోదాడు సమితిలోని దొండపాడు గ్రామంలో 56 వేల రూపాయలఖర్చుతో నిర్మించినప్రాథమికపాఠశాల భవనానికి ఈనెల 8 న ప్రారంభోత్సవం జరిపారు. స్థానికప్రజలు ఈ పాఠశాలభవననిర్మాణానికి విరాళాలు ఇచ్చారు.

ఈ సందర్భంలో మంత్రి ప్రసంగిస్తూ గ్రామస్థులు స్వచ్ఛంద కృషితో పాఠశాల భవనాన్ని నిర్మించినందుకు అభినందించారు. ప్రజలుతమ గ్రామవసరులను సక్రమంగా వినియోగించి ఆ గ్రామాన్ని ఆదర్శవంతమైనదానిగాఅభివృద్ధిపరచాలని ఆయన సలహాఇచ్చారు. శాసనాలు తయారుచేసినంతమాత్రానసామాజికవ్యవస్థలోమార్పులు రావని, కాలానికి తగినట్లుగా మార్పులు తీసుకొనిరావడానికి సమాజమే తగిన బాధ్యత వహించవలసి ఉంటుందనిఆయన అన్నారు.

ఈ సభకు స్టేట్ సెంట్రల్‌బ్యాంకుఅధికారి అధ్యక్షత వహించారు. మంత్రి హరిజనవాడను సందర్శించారు. కొంత కాలంక్రితం ఈ గ్రామంలో అస్పృశ్యతను పాటించి, హరిజనులను బాధపెట్టిన విషయాన్ని గురించి వివరణ చేశారు. తరువాత 3 వేలమంది హరిజనులు, ఇతరులతోకూడిన ఊరేగింపుసకలాయకత్వం వహించి దేవాలయ ప్రవేశంచేసిపూజలు చేయించారు.

బలహీనవర్గాలకు రుణ సహాయం

బ్యాంకులసులక్ష్మణదాసుఉద్యోగ

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, నవంబర్ 12

బలహీనవర్గాలవారికి ఈ రుణసహాయం చేయడానికి ఆతీయం చేసిన అన్ని బ్యాంకులు ముందుకురావాలని పంచాయతీ రాజ్‌శాఖమంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు ఉద్బోధించారు.

ఇక్కడకు 25కిలోమీటర్ల దూరానగల కొత్తపాలెంగ్రామాలలో ఇటీవల పన్నాలు రైతులకు రుణాలను పంచిపెడుతూఆయన పై విషయాన్ని చెప్పారు. ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డవంటి కనీసావసరాలను కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఈ కృషిలో ప్రజలు కూడా పాలు పంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పశ్చిమగోదావరిజిల్లాలో బలహీనవర్గాలకు సహాయంపై వివరణ

ఏలూరు, నవంబర్ 12 (హి.స)

పశ్చిమగోదావరిజిల్లాలో బలహీన వర్గాలకు కోటిరూపాయల మేరకు ఆర్థిక సహాయం చేయడానికి లక్ష్యంగా నిర్ణయించుకొన్నట్టు జిల్లాకలెక్టర్ శ్రీ జి. కె. రెడ్డి చెప్పారు.

పెదపాడు సమితి సర్వసభ్య సమావేశంలో ఈ విషయాన్ని తెలియచేస్తూ శ్రీ రెడ్డి వివిధఆర్థిక సంస్థలద్వారా 88 లక్షల రూపాయలమేరకు దిగుబడులు పంజూరు చేయబడ్డాయని తెలియచేశారు.

ఈ సమావేశానికి విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు హాజరయ్యారు.

శ్రీ గారపాటి చినకనకయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

హట్టీ బంగారు గనులలో నిల్వలు పేరుకు పోయినట్టు వెల్లడి

బెంగుళూరు, నవంబర్ 12 (పి.టి.ఐ)

ప్రపంచంలో అత్యధికఉత్పత్తినాణ్యతగల బంగారు గనులలో ఒకటైన హట్టీ బంగారుగని తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఈ గనిలో బంగారు నిల్వలు బాగా పేరుకుపోవడంవల్ల ఈ సంక్షోభం సంభవించింది పరిశ్రమల అవసరాలకు బంగారం కొనుగోలు చేయడం తగ్గుముఖం పట్టడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

గతమాసారంభంనాటికి ఈ గనిలో 3 కోట్ల 70 లక్షల రూపాయల విలువచేసే 7 లక్షల 13 వేల గ్రాములబంగారంపేరుకుపోయిందని కర్ణాటక పరిశ్రమల మంత్రి గనుల చైర్మన్ శ్రీ ఎన్. ఎమ్. కృష్ణ చెప్పారు.

గ్రాము బంగారం 204 రూపాయల ఖరీదున, నాలుగులక్షల 36 వేల గ్రాముల నిల్వలను కొనుగోలుచేయడానికి కేంద్రప్రభుత్వం హామీఇచ్చినట్లుఆయనచెప్పారు కేంద్రప్రభుత్వం ఈ రకమైన సహాయం చేయకపోయినట్లయితే సంక్షోభం తీవ్రతరమౌతుందని ఆయన అన్నారు.

అయితే బంగారం ఉత్పత్తి వ్యయం 75 శాతం పెరిగిందని, దీనిని దృష్టిలోకి తీసుకోకుండా కేంద్రప్రభుత్వం 1971-72 నాటి రేటునే గ్రాముకు 204 రూపాయలిస్తామంటున్నదని ఆయన అన్నారు. రాష్ట్రప్రభుత్వాధీనంలోని హట్టి బంగారు గానికి ఈ రేటు ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ అధీనంలోని భారత్ బంగారు గనికి ఇంత కంటె ఎక్కువ ధర ఇవ్వడం శోచనీయమని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని బంగారు గనులన్నింటికీ ఒకే రకమైన ధరను ఇచ్చే విధానాన్ని కేంద్రం రూపొందించాలని ఆయన అన్నారు.

ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ కార్యవర్గం సమావేశం

15న ఢిల్లీలో ప్రధాని ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబర్ 12

ఈనెల 15న ఢిల్లీలోజరిగే ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ కార్యవర్గం, సాధారణ మండలుల సమావేశానికి ప్రధాని ఇందిర ప్రారంభోత్సవం చేస్తారని జాతీయరసాయనాల పరిశ్రమల కార్మిక సమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ కె. ఎమ్. ఖాన్ ఇటీవల ఇక్కడ చెప్పారు. ఈ సమావేశంలో ఇటీవల బోనస్ ఆర్డినెన్స్ గురించి, యాజమాన్యాలలో కార్మికులకు భాగస్వామ్యం పథకంగురించి చర్చిస్తారని ఆయన తెలియచేశారు. అదే సందర్భములో హైదరాబాద్ ఐ.డి.పి.ఎల్. పరిశ్రమల పరిస్థితిని గురించిగూడా చర్చిస్తారని ఆయన అన్నారు. నగరంలోని ఐ.డి.పి.ఎల్, వార్నర్ హిందుస్తాన్ పరిశ్రమల కార్మికులు ఎదుర్కొంటున్న కష్టనష్టాల గురించి వివరించడానికి రసాయనాల, పెట్రోలియం కార్మికుల సమాఖ్యల తరపున ప్రతినిధివర్గం ప్రధానిని కలుసుకోనున్నట్లు ఆయన చెప్పారు. ఐ.ఎన్.టి.యు.సి. సమావేశంలో పాల్గొనవారికి ఢిల్లీవెళుతూ శ్రీ ఖాన్ వివిధయోజనలను చెప్పారు.

లఘుపరిశ్రమల స్థాపనావకాశాలపై పరిశీలన

మేనేజింగ్ డైరెక్టర్ మురళీధరరావు పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 12

రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అవకాశాల పరిశీలనకై అన్ని జిల్లాలలో తాను పర్యటన జరపనున్నట్టు రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎమ్. కె. మురళీధరరావు చెప్పారు.

మొదట తాను తెలంగాణా జిల్లాలలోను ఆ తరువాత రాయలసీమ, ఆంధ్ర జిల్లాలలోను పర్యటించగలనని ఆయన పేర్కొంటారు. అన్ని జిల్లాలలోను పర్యటించిన అనంతరం యువ, విద్యావేత్తలను చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం కల్పించే కొన్నికొత్త పథకాలను రూపొందించగలనని శ్రీమురళీధర్ రావుచెప్పారు. రాష్ట్రంలో ఎన్నో సహజ వనరులున్నాయని వీటిని సక్రమంగా వినియోగించుకోవడం ఎంతో అవసరమని ఆయన అన్నారు.

శ్రీ మురళీధరరావు మొదట కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ మార్కెటింగ్ సంపోదాగా ఉండేవారు. రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆయన అక్టోబర్ 27న పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఖమ్మంజిల్లా మోటారు డ్రైవర్ల సహకార సంఘం ఏర్పాటు

ఖమ్మం, నవంబర్ 12 (ఎ.ఎన్.ఎస్)

ఖమ్మంజిల్లా మోటారుడ్రైవర్ల సహకార సంఘానికి ఇటీవల జిల్లాపరిషత్ మాజీఅధ్యక్షుడు శ్రీ జి. కొండలరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన 22 మంది డ్రైవర్లకు కేంద్రసహకార బ్యాంకు మంజూరుచేసిన 55 వేల రూపాయల రుణాన్ని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి శ్రీ యు. టి. బి. రంగారెడ్డి, మహమ్మద్ అలీ, యు. సత్యం, బి. సోమయ్య ప్రభృతులు హాజరయ్యారు.

సమితి రాజకీయ కమిటీలో చైనాపై రష్యా విమర్శ

న్యూయార్క్, నవంబర్ 12 (పి.టి.ఐ)

సమితి రాజకీయ భద్రతావ్యవహారాల కమిటి సమావేశంలో నివాయుధీకరణపై చర్చజరిగినప్పుడు సోవియెట్ యూనియన్, చైనా ప్రతినిధులమధ్య వాగ్యుద్ధం జరిగింది. చైనాప్రతినిధి తన ప్రసంగంలో మాటిమాటికి విప్లవం, యుద్ధం అనే పదాలాన్ని చానిపంపై సోవియెట్ ప్రతినిధి విమర్శించారు.

చైనా రాయబారి తన ప్రసంగంలో ప్రపంచ అంతర్జాతీయపరిస్థితి ప్రశాంతమైన పచ్చని లక్షణాలు కల్గివుంటుగల గొప్ప అస్థవ్యస్థపరిస్థితిలో కొత్తసమస్యలను సృష్టిస్తున్నాయని రెండుఅల్పాగ్రదేశాలమధ్య పెరుగుతున్న సత్యాత విప్లవము, యుద్ధం అవకాశాలను పెంచుతున్నదని అయన అన్నాడు.

ఇంతకుపూర్వం జనరల్ అసెంబ్లీలో అంతర్జాతీయ పరిస్థితిపై జరిగిన చర్చలో కూడా చైనా ప్రతినిధి అన్నిదేశాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెరుగుతున్న కొత్త ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని అట్టుకోవడానికి సిద్ధంకావాలని హెచ్చరించారు.

చైనా ప్రతినిధి హువాంగ్‌హువా చేసు రాజకీయ కమిటీ సమావేశంలో చేసిన ప్రసంగంలో రాజకీయ ఆర్థిక ఉద్రిక్తతల నివారణ అనేది కేవలం బూటకమే. అగ్రరాజ్యాలు తీవ్రగతిన ఆయుధాలను పెంచుకుంటున్నాయని. సోవియెట్‌యూనియన్ రెండవ అగ్రరాజ్యం కన్నా అణ్వాయుధాల ఉత్పత్తిలోను సంప్రదాయకరమైన ఆయుధాల ఉత్పత్తిలోను ముందు వుకున్నదని తెలిపారు.

తమిళనాడు రెవిన్యూ బోర్డు సభ్యుని రిటైర్మెంట్

మద్రాస్, నవంబర్ 12 (పి. టి. ఐ)

రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ సి. కె. సంబియారేసు తమిళనాడు ప్రభుత్వ సిఫారసుపై కేంద్రప్రభుత్వం నిర్బంధంగా పదవీవిరమణ చేయించింది.

బంగ్లా పార్లమెంటు మాజీసభ్యునితోసహా ఐదుగురికి జన్మఖైదు

ఢాకా, నవంబర్ 12 (పి.టి.ఐ)

నరఖాలో మూడు సంవత్సరాంక్రితం నూలు బ్లాక్ మార్కెట్ చేసినందుకుగాను పార్లమెంటు మాజీ సభ్యుడు నూరుల్ హఖ్‌కు పదో నలుగురికి మార్షల్‌లాకోర్టు నిన్న యావజ్జీవ కారాగార శిక్ష విధించినది. ఈ నూలు విలువ రూ॥ 74 వేల టాకాల వరకు ఉంటుంది.

పదో 12 మందికి కఠిన కారాగారశిక్ష విధించారు.

మొత్తం 28మంది నిందితులలో ఆరుగురు నిర్దోషులనిచెబుతూ వారిని విడుదల చేశారు.

విద్యారంగంలో స్త్రీలు ముందంజ వేయాలని ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 12

విద్యాభివృద్ధి రంగాలలో స్త్రీలు ముందంజ వేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చిన్నపరెడ్డి ఉద్బోధించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంమహిళా కళాశాల స్వాతంత్ర్యోత్సవంలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అయ్యంగార్ నివేదిక సమర్పించారు.

శివపురం నటరాజ విగ్రహాన్ని దేశానికి తెచ్చే ఏర్పాటు

మద్రాస్, నవంబర్ 12 (పిటిఐ)

ప్రపంచ ప్రఖ్యాత కళాఖండం శివపురం నటరాజ విగ్రహాన్ని అమెరికాలోని వాట్సన్ సైమన్ ఫౌండేషన్ సంస్థ పదిసంవత్సరాల తరువాత భారత దేశానికి తిరిగి అప్పగిస్తోంది. ఈ మేరకు ఫౌండేషన్‌తో భారత ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకొంది. కొలంబో సంవత్సరాల క్రితం ఈవిదేశాలకు దొంగరవాణా అయింది.

ఈ విగ్రహాన్ని భారత దేశానికి తీసుకవచ్చేముందు విదేశాలలోని వెక్కు మ్యూజియములలో దీనిని ప్రదర్శిస్తారని వాట్సన్ సైమన్ ఫౌండేషన్ సంస్థ తెలియచేసింది. కళాఖండాలు సేకరించే ఒక వ్యక్తివద్దనుండి ఈ సంస్థ ఈ విగ్రహాన్ని గత లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది.

ప్రస్తుతం ఈ విగ్రహాన్ని లండన్‌లో భద్రపరచి ఉంచారు.

అమెరికాలో భారతరాయబారికి, ఫ్రాన్సుకు మధ్య ఇటీవల ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం కుదిరేముందు ఇరు ఏజెంసీల మధ్య కోర్టులో తీవ్ర లావాదేవీలు జరిగాయి. తమిళనాడు విధాన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. ఎల్. నెడుంచెజియన్ ఈ వివరాలు వెల్లడించారు.

విదేశాలనుండి ఈ విగ్రహాన్ని తీసుకరావడానికి అవసరమైన వెక్కు సాక్ష్యాధారాలను తమిళనాడు ప్రభుత్వం కేంద్రానికి అందచేసింది. తమిళనాడులో ఈ విగ్రహం దొంగరవాణాపై ఒక కేసును నమోదుచేశారు. ఈ కేసుకు సాక్ష్యాధారంగా, ఈ విగ్రహాన్నఇక్కడకు తీసుకురావాలని పట్టు అన్న విషయంపై వెస్టన్ ఫౌండేషన్‌తో కేంద్రం జర్చిస్తోందని కేంద్రం తెలియచేసింది.

ఈ విగ్రహాన్ని ఢిల్లీలో ఉంచుతారేమో కోవడానికి ఆధారాలేవీ లేవని ఆయన అన్నారు. ఈ నటరాజ విగ్రహాన్ని శివపురం పంపించి వేస్తారన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆకాశవాణి

శుక్రవారం 14-11-1975

శక 1897 కార్తీక 23

హైదరాబాద్ - ఎ

ప్రసారము - 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిమురాళి 6-45 పాటలు పసులు 6-55 జిల్లా సమాచారలేఖ 7-00 జంత్ర సమ్మేళనం 7-15 గాంధీ మార్గం 7-25 చిత్రసీమ 7-45 సంగీత సుధ: 8-20 సుందరీ జానకిరామన్: గానం:9-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 11-45 ప్రాథమికోన్నత పాఠశాలలు 12-05 సుందరీజానకిరామన్:గానం 12-20 హిందీ పాఠం 12-40 కార్మికుల కార్యక్రమం 1-10 చిత్రసీమ 1-20 పాడి పంట వాతావరణ సూచన 1-30 తరుణీ మండలి 2-30 బాల దినోత్సవం: 3-20 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

సా॥ 5-30 ఉర్దూ కార్యక్రమం 6-25 స్థానిక ప్రకటనలు 6-30 మందారమాల 6-55 మాటా-మంతి 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 చిత్రసీమ 8-15 చిత్తగించువలెను 8-30 లలిత సంగీతం 8-45 నాటిక 9-15 లయవిన్యాసం 9-30 దక్షిణ ప్రాంత సంగీతసభ 10-30 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

ప్రసారము - 1

ఉ॥ 6-30 వందేమాతరం, మంగళ ధ్వని, కార్యక్రమ వివరణ 6-40 ఈశ్వరి అల్లా తేరోనామ్ 9-00 దినకరకైకిని: గానం 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 1-45 వాద్య సంగీత 2-00 శాస్త్రీయ సంగీత 2-20 ఫిల్మ్‌గానే 2-30 గజ్లే 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము - 3

రా॥ 8-05 మరాఠీ కార్యక్రమం 8-35 సుగమ సంగీత: 9-00 దినకరకైకిని గానం 9-30 నెరంగ 10-30 ప్రసార సమాప్తి.

యువవాణి

ఉ॥ 7.05 సుగం సంగీతం 7-20 పాశ్చాత్య సంగీతం7-50నవ్వులు పువ్వులు చిత్రసీమ 8-30వర్ష (తుంబ)బెయిల్ పాట ఫిల్మ్‌గానే.

సా॥ 5-30 ఉర్దూ కార్యక్రమం 6-10 కర్ణాటక సంగీతం 7-05"నమ్మాధ్యక్షిలో ప్రజాస్వామ్యం"

విజయవాడ

ప్రసారము - 1

ఉ॥ 6.00 వందేమాతరం ఉదయం ప్రసారవిశేషాలు 6-05 భక్తిరంజని,6-40 సూక్తిమురాళి 6-45పాలం పసులు 6-55 జిల్లాసమాచారలేఖ 7-00 వాద్య బృందం 7-15 గాంధీమార్గం 7-25 సుబద్ధసంగీతం 7-45 సంగీత శకలు (జూనియర్లకు) 8-20 సుందరీ జానకిరామన్: గానం 9-10 ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 12-05 ఇనుగంటిఇమామ్‌సాహెబ్ క్లారినెట్ 12-40 కార్మికుల కార్యక్రమం 1-10 పసిడి పంటలు1-20పొన్నా-పొగడా 1-25 చిత్రతరంగిణి 1-29 వాతావరణ సూచన 1-30 తరుణీ మండలి స్త్రీలకార్యక్రమం 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

సా॥ 5-30ఇనుగంటిఇమామ్ సాహెబ్: క్లారినెట్ 6-15 స్థానిక ప్రకటనలు 6-20 కబుర్లు 6-30 యువవాణి 7.00మార్కెట్ ధరలు, వాతావరణం 7-15 పంటసీమలు: 7-45 వద్య పఠనం 8-00 రసమాధురి 8-05 చిత్రతరంగిణి 8-15 వేదవేదిక 8-30 దక్షిణ ప్రాంత సంగీత సభ 10-30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

ప్రసారము1 -

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళ ధ్వని 6-05 భక్తిరంజని 6-30 పుష్పాంజలి-పిక్కి గేయాలు 6-40 సూక్తిమురాళి 7-00 ప్రసార విశేషాలు 7-25 సుబద్ధ సంగీతం.

ప్రసారము - 2

మ॥ 12-05 మధుమంజరి 1-20 మధురిమ (1.2 ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము - 3

సా॥ 6-15 స్థానికప్రకటనలు, ప్రసార విశేషాలు, ధరలు వాతావరణం, వాద్య సంగీతం 7-45 స్వరమాలిక 8-30 స్వర మాలిక 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

ప్రసారము - 1

గుజరాత్‌లో జనతా ఫ్రంట్, లోక్‌పక్ష ఎన్నికలపొత్తు

అహ్మదాబాద్, నవంబర్ 12 (హి.స.)

గుజరాత్ రాష్ట్రంలో వచ్చేనెల జరుగనున్న పంచాయితీ ఎన్నికలలో కిసాన్ మజ్దూర్ లోక్‌పక్ష జనతాఫ్రంటుతో కలసి పోటీచేయటానికి నిశ్చయించింది. అలాగే అహ్మదాబాద్ నగరకాంగ్రెస్ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా సంయుక్తంగా పోటీ చేస్తారు.

కిసాన్‌మజ్దూర్ లోక్‌పక్ష అధ్యక్షులు శ్రీ చిమన్‌భాయిపటేల్ విన్న ఈ వివరాలను ప్రకటిస్తూకూడ ఎల్లప్పుడూ జనతా ఫ్రంటుకుఅండగా నిలుస్తామని అన్నారు.

సంస్థాకాంగ్రెస్ ప్రదేశ్ అధ్యక్షులు శ్రీ దినేశ్ శాంతితో చర్చలు జరిపిన అనంతరం తాము ఈ నిర్ణయం తైకొన్నామని ఆయన చెప్పారు.

భారత ప్రభుత్వము
ఇండియన్ స్పేస్ రిసెర్చి అర్గనైజేషన్
స్పేస్ అప్లికేషన్స్ సెంటర్
సెటలైట్ ఇన్‌స్ట్రక్షనల్ టెలివిజన్ ఎక్స్‌పెరిమెంట్, అహమ్మదాబాదు

ప్రకటన నెం. 38/75

1. జూనియర్ రీసెర్చి అసిస్టెంటు:— విద్యా/సైకాలజీ / పిల్లల పెంపకంలో మాస్టర్స్ డిగ్రీ. తెలుగులో వ్రాయుట మరియు మాట్లాడుటలో ధారాళత. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ పట్టణం/గ్రామంలో హెడ్‌క్వార్టర్సులో డేటా కలెక్షన్‌కు సిద్ధగ్రామాలకు పర్యటించడం ఈఉద్యోగ లక్షణము. ఈ ఉద్యోగం 1976 జూన్‌వరకు గల గడువుకు తాత్కాలికమైనది.

జీతపు స్కేలు:— రు. 470-15-530-ఇబి-20-850-ఇబి-25-750- (బేసిక్ జీతం రు. 470/- లకు మొత్తం ఎమల్యూమెంట్లు రు. 855/- నెలకు)

ఇంతేగాక జీతము మరియు అలవెన్సులు, ఇతర లాభాలు నిబంధనల ప్రకారం సమయానుకూలంగా మార్పు చేయబడును.

భారతజాతీయులు తెల్లకాగితంపై దరఖాస్తులను వ్రాసి పేరు, వయస్సు, యోగ్యతలు రీసెర్చి అనుభవము, పర్సనల్ కేషన్స్ వగైరా రాతవంటి పూర్తి వివరాలనుతెల్పుతూ సర్టిఫికేట్లు, ట్రాన్‌స్కిప్టులతో అహమ్మదాబాదు పోస్టు కార్యాలయంలో చెల్లించునట్లు 'ఎకౌంట్స్ ఆఫీసర్ ఎస్ ఎ సి' పేరిట రు. 2/-లు (ఎస్‌సి/ ఎస్‌టి అభ్యర్థులకు సంబంధించి రు. 0-50 పై) కు వాపసు ఇవ్వబడని క్రాస్డ్ పోస్టలు ఆర్డరుగా జతపర్చి అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, స్పేస్ అప్లికేషన్స్ సెంటర్, (ఇస్రో) రిక్రూట్‌మెంట్ సెక్షన్, ఫస్ట్ ఫ్లోర్, పబ్లిక్ చాంబర్స్, హెచ్‌ఎల్ కాలేజ్ అప్ కామర్స్ వెనుక, నవరంగ్‌పుర, అహమ్మదాబాదు-380009 నకు ఈప్రకటన ప్రచురించిన నాటినుండి 10 రోజులలోగా చేరునట్లు పంపాలి.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు వారు ప్రయాణంచేసిన తక్కువ మార్గానికి రానుపోను దూరానికి సెకండ్ క్లాస్ (ఆర్డినరీ) ఛార్జీ చెల్లింపబడును. ప్రభుత్వ, సెమిప్రభుత్వ, ఆటోనామస్ బాడీ లేదా పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లలో ఉద్యోగంచేస్తున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రూపర్ చానల్‌లో అందజేయాలి. ఎన్నుకొనబడిన అభ్యర్థులు ఇండియన్ స్పేస్ రీసెర్చి ఆర్గనైజేషన్ యూనిట్లలో ఎక్కడైనా నానేపచేయవచ్చును.

మధ్యంతర ఉత్తరప్రత్యుత్తరాలు పరిశీలింపబడవు.

ఆంధ్రప్రదేశ్ డెరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
(రాష్ట్ర ప్రభుత్వ యూజమాన్య సంస్థ)

పాలకార్డుల అమ్మకం

తేదీ పొడిగింపబడినది

జంటనగరాలలో గల వినియోగదార్లందరికి తెలియజేయడమేమనగా జోనల్ కార్యాలయములన్నిటిలో అర్హత్వము చెల్లింపుపై పాలకార్డుల అమ్మకం 12-11-75 నుండి 15-11-75 వరకు పొడిగింపబడినది. పాలకార్డులఅమ్మకం మామూలుగాఉదయం 8-30 మరియు 12-30 గంటల మధ్య వుంటుంది. పాలకార్డులను కొనుగోలు చేయని వినియోగదార్లు పాలకార్డుల జారీదును సంబంధించిన కెనరాబ్యాంక్‌బ్రాంచి లేదా సంబంధించిన జోనల్ కార్యాలయములో చెల్లించి పాలకార్డులను కొనుగోలు చేయవచ్చును. ఇప్పుడు కొన్నిటి పాలకార్డులు 16-11-75 ఉదయం నుండి చెల్లును.

సం/- అరిఫ్ మొహిద్దీన్
జనరల్ మేనేజర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్
మూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము
పి. డబ్ల్యు. డి. ఇరిగేషన్ సర్కిల్ నెం. 3
నిజామాబాదు.

టెండరు ప్రకటన నెం. 25/74-75 మరియు
టెండరు ప్రకటన నెం. 16/75-76 పొడిగింపు

టెండరు ప్రకటన నెం. 25/74-75 మరియు టెండరు ప్రకటన నెం. 16/75-76 లో క్రింద తెల్పిన పనులకు దరఖాస్తులు మరియు టెండర్లు స్వీకరించే తేదీలు దిగువ విధంగా పొడిగింపబడినవి.

క్ర సం	పని పేరు	ఒరిజినల్ టెండర్ ప్రకటన నెంబర్	దరఖాస్తులు స్వీకరించే ఆఖరు తేది	టెండరు షెడ్యూళ్ళు ఏ గడువులో ఇవ్వబడేది	టెండర్లు స్వీకరించే ఆఖరు తేది
1.	మెదక్ జిల్లా, సిద్దిపేట తాలూకా కుసిల్బూరు గ్రామం నాగిరెడ్డి చెరువు రిస్టోరింగ్.	25/74-75	27.11.75	1.12.75	5.12.75 మధ్యాహ్నం 3.00 గంటలు
2.	మెదక్ జిల్లా నారాయణ్ ఖేడ్ తాలూకా (బాగుదిగువ ప్రకారం మీదుగా చెక్ డామ్ నిర్మాణం) బాపల్ (గ్రామం) ఉర బాగు మీదుగా రిజర్వాయరు.	16/75-76	—డిటో—	—డిటో—	—డిటో—

టెండరు ప్రకటన నెం. 25/74-75 మరియు టెండరు నెం. 16/75-76 లో పేర్కొనబడిన ఇతర నిబంధనలలో ఎట్టి మార్పు లేదు.

డి. రాజేంద్రకుమార్
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
ఇరిగేషన్ సర్కిల్ నెం. 3. నిజామాబాదు.

పొన్నూరులో పాత బస్‌స్టాండ్ త్వరలో పునరుద్ధరణ

విజయవాడ, నవంబరు 12 (హి.స.)

పొన్నూరు పాత బస్సుస్టాండ్ నుండి బస్సులు తిరిగి నడపటానికి రోడ్డురవాణా సంస్థ అధికారులు సూత్రప్రాయంగా అంగీకరించారు.

ఈ బస్సుస్టాండును ఊరికి దూరంగా తరలించటంతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు. రోడ్డు రవాణా సంస్థ ఆదాయం తగ్గిపోయింది. ప్రయాణీకులుజరిపిన ఆందోళనఫలితంగా అధికారులు ఈకోర్కెను ఆమోదించారు.

వెనుకబడిన తరగతిగా పరిగణించాలని బొందిలీల విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 12

రాయలసీమ బొందిలీ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బాలసింగ్ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కర్నూలు సందర్శించినప్పుడు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. బొందిలీలను వెనుకబడిన తరగతిగా పరిగణించి రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు.

సుప్రీమ్ కోర్టులో ఎన్నికల కేసు అపీలులో విజయం సాధించినందుకు ఢిల్లీలో అనేక వేల మంది ప్రధాని నివాసానికి వెళ్ళి ఆమెను అభినందించారు. అలా అభినందించడానికి వెళ్ళిన వారిలో ఒక బాలిక ప్రధాని నుదుట తిలకం పెడుతున్న దృశ్యం.

ఆస్ట్రేలియాలో వచ్చే నెల 13వ తేదీన ఎన్నికలు

కొత్త ప్రధాని ఫ్రేజర్ ప్రకటన: విట్లాం తొలగింపునకు నిరసనగా ప్రదర్శనలు

కాన్‌బెర్రా, నవంబర్ 12 (ఏ.పి)

ఆస్ట్రేలియాలో డిసెంబర్ 13వ తేదీన సాధారణ ఎన్నికలు జరుగుతాయని ఆస్ట్రేలియా అసద్ధర్మ ప్రభుత్వ ప్రధాని మాల్కోమ్ ఫ్రేజర్ నేడు ప్రకటించారు.

నిన్న లేబర్‌పార్టీ నాయకుడు గఫ్ విట్లాంను ప్రధాని పదవినుండి తొలగించినందుకు గవర్నర్ జనరల్ సర్ జాన్ కెర్‌కు వ్యతిరేకంగా కార్మికసంఘాలనాయకులు నేడు వీధులలో నిరసన ప్రదర్శనలు జరుపుతున్నారు.

ప్రజాప్రతినిధులసభ సెనేట్ సభలకు జరిగే ఎన్నికలకు వ్యూహాలను రూపొందించే నిమిత్తం బర్రర్‌ఫ్ అయిన ప్రధాని విట్లాం తన లేబర్‌పార్టీ సహచరులతోనూ, ఉన్నతాధికారులతోనూ సమాలోచనలు జరుపుతున్నారు.

కార్మిక ప్రధాని ఫ్రేజర్ సీనియర్ సహచరులతో ఒక నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసినట్లు ఫ్రేజర్ నాయకత్వం వహించే లిబరల్-నేషనల్ మిశ్రమ పార్టీ అధికారులు తెలియచేశారు. నూతన మంత్రివర్గం గురించి ఇంకా ప్రకటన వెలువడవలసిఉంది ప్రతిపక్షాలతో ఫ్రేజర్ ఏర్పాటుచేసిన "ఛాయా మంత్రివర్గం" మాదిరిగానే ఈ నూతన మంత్రివర్గం ఉంటుందని భావిస్తున్నారు.

ఆస్ట్రేలియా

ప్రధాని పదవినుండి బర్రర్‌ఫ్ అయిన విట్లాంమద్దతుగానూ కార్మిక ప్రధానిగా నియుక్తులైన ఫ్రేజర్ కు నిరసనగానూ ఆస్ట్రేలియా అంతటా నేడు వేలసంఖ్యలో ప్రజలు ప్రదర్శనలు జరుపుతున్నారు.

సిడ్నీలో సుమారు రెండువేలమంది కార్మికులు పోలీసుల చక్రబంధాన్ని చేదించుకొని స్థానిక స్టాక్‌ఎక్స్ఛేంజిలోకి చొరబడ్డారు.

ఈ కోలాహలంలో ఒక పోలీసు గాయపడ్డారు. "మాకు విట్లాంకావాలి-ఫ్రేజర్ నశించాలి"అని ప్రదర్శకులు నినాదాలు చేసారు.

మహబూబ్‌నగర్‌లో పౌరసంబంధశాఖ కార్యాలయం ఏర్పాటు

మహబూబ్‌నగర్, నవంబర్ 12

మహబూబ్‌నగర్‌లో రాష్ట్రఆర్థికశాఖ మంత్రి శ్రీ ఏడతల రంగారెడ్డి తాలూకా సమాచార కేంద్రానికి, తాలూకా పౌరసంబంధకార్యాలయానికిఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ సభలో శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ ఇక్కడకు చిన్నపౌరెక్టర్లను అపరేటర్లనుపంపడానికిదర్యలుగైకొన్నట్టు చెప్పారు. పౌరసంబంధశాఖనిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.

తాలూకా పౌరసంబంధ అధికారులు తమ కార్యక్రమాల నిర్వహణలో ఆర్థికంగా ఇతరత్రా ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ మంత్రికి విజ్ఞాపనపత్రం సమర్పించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. జిల్లాకలెక్టర్ శ్రీ కాశీపాండ్యన్ తదితర జిల్లా అధికారులు సభకు హాజరైనారు.

అత్తాపూర్ పాఠశాల సమితికి అప్పగింత

హైదరాబాద్, నవంబరు 12

రాజేంద్రనగర్ సమితి అధ్యక్షుడు శ్రీ మామిడి రామారెడ్డి అధ్యక్షతన మొన్న సమితి విద్యాస్థాయి సంఘ సమావేశం జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి పర్యవేక్షణలోగల అత్తాపూర్ పాఠశాలను సమితి అధ్వర్యంలోనికి తీసికొని నడపడానికి తీర్మానించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమీక్షిస్తూ శివరాంపల్లిలోగల గ్రీన్ వేప్ పాఠశాలలో వంద మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలను మంజూరు చేశారు.

ప్రజా ప్రయోజనాలకు అనువుగా పరిశ్రమల నిర్వహణకు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 12

పరిశ్రమల యాజమాన్యాలు సామిక సంక్షేమ లక్ష్యాలను, ఏమరకుండా తమ పరిశ్రమలను ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని కంపెనీ చట్టాల బోర్డు సభ్యుడు శ్రీ పి. బి. మీనన్ సూచించారు. పరిశ్రమల యాజమాన్యాలు అధిక లాభార్జన తత్వాన్ని విడనాడాలని ఆయన ఇటీవల ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. సాంఘిక లక్ష్యాల సాధనకు, ప్రజా ప్రయోజనాలకు తోడ్పడే విధంగా పరిశ్రమలను నడపడం వల్ల యాజమాన్యాలకు న్యాయంగా రావలసిన ఆదాయాలు తగ్గబోవని ఆయన అన్నారు. యోగ్యత గలిగిన సెక్రెటరీలను, మేనేజర్లను బార్డర్ అక్కౌంటెంట్లను పరిశ్రమలలో నియమించడం వల్లనే ఇది సాధ్యమౌతుందని కూడా ఆయన అన్నారు.

హంసేనుసాగర్‌లో 60 ఏళ్ళవ్యక్తి ఆత్మహత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 12

నవాబ్‌షాహ్ పహాడ్ సమీపంలో నివసించే 60 సంవత్సరాల ముదుసలి శవం నిన్న ఉదయం హుసేన్‌సాగర్ చెరువు నుండి వెలికితీశారు.

పోలీస్ కథనాన్ని అనుసరించి కొత్త ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్‌లో హెడ్‌మాలీగా పనిచేసే నరసయ్య ఉబ్బసంరోగి. అతన్ని అస్పత్రి నుండి ఇంటికి పంపించేశారు. అప్పటి నుండి అతని జాడ కన్పించడంలేదు. నేటి ఉదయం చూడగా అతని మృతకళేబరం నీటిలో తేలుతూ కన్పించింది. ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

పిఠాపురంలో గ్రంథాలయ వారోత్సవాలు

పిఠాపురం, నవంబర్ 12

పిఠాపురంలోని విద్యానంద గ్రంథాలయంలో స్థానిక శాఖాగ్రంథాలయంలో ఈ నెల 14వతేదీనుండి 20వతేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్థానిక విద్యాసంస్థలలోని విద్యార్థినీ విద్యార్థులకు లలితసంగీతం వ్యాసరచన చిత్రలేఖనం, పత్రిత్వపు పోటీలు జరుగుతాయి.

సోషలిస్టుదేశాలతో స్నేహం పట్ల అంగోలా ఆసక్తి

లువాండా, నవంబరు 12 (ఎడిటిన్-పి.టి.ఐ)

సోషలిస్టు దేశాలతో విశ్వజనశ్రేయోదాకమైన సత్సంబంధాలను అభివృద్ధిపరచుకుంటూ, శాంతియుత సహజీవనం సాగించే ప్రాతిపదికపై అంగోలా తన ప్రజారిపబ్లిక్ స్వతంత్రమైన శాంతికాముకమైన విదేశీ విధానాన్ని అవలంబిస్తుందని ఎమ్‌పిఎల్.ఎ అధ్యక్షుడు డాక్టర్ ఆగస్టినోహోటో ప్రకటించారు.

పోర్చుగీస్ వలసపాలననుండిదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన సందర్భంగా జరిగిన ఒక ఊరేగింపు అనంతరం ప్రసంగిస్తూ డాక్టర్ నీటో పై విధంగా అన్నారు

సామ్రాజ్యవాదంతో నిరంతర పోరాటం సలపడమనేది తమ విదేశాంగ విధానంలో ప్రధానాంశమని డాక్టర్ నీటో అన్నారు.

పోర్చుగీస్‌లోని అధ్యుదయ శక్తులతో అంగోలా ప్రజల సంఘీభావాన్ని ఆయన ప్రకటించారు సామ్రాజ్యవాదంతో పోరాటం సలుపుకున్న అరబ్ ఆఫ్రికా, లాటిన్ అమెరికాదేశాల ప్రజలపట్ల కూడా ఆయన సంఘీభావాన్ని వ్యక్తంచేశారు.

